ప్రేమ జ్యోతి

తెలుగు దినపత్రిక

ప్రజాహితం..మా అభిమతం

సంపుటి : 01 సంచిక : 01 ఎడిటర్ : రాజరత్నం ఆదివారం 15-09-2024 పేజీలు : 3

## కేజ్రీవాల్‌కు బెయిల్ మంజూరు



**టి మీడియా, సెప్టెంబర్ 15,న్యూఢిల్లీ :** ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టు శుక్రవారం బెయిల్ మంజూరు చేసింది. కేజ్రీవాల్‌కు పది లక్షల బెయిల్ బాండ్, ఇద్దరి పూచీకత్తుపై సూర్యకాంత్, ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన బెంచ్ కేజ్రీవాల్‌కు బెయిల్‌ను మంజూరు చేసింది. ఈ కేసుకు సంబంధించి బహిరంగంగా ఎలాంటి వ్యాఖ్యలు చేయకూడదని కేజ్రీవాల్‌ను సుప్రీంకోర్టు ఆదేశించింది. అలాగే సిఎం కార్యాలయానికి వెళ్లకూడదని, ఫైల్స్‌పై సంతకం చేయకూడదని సుప్రీం ధర్మాసనం ఆదేశించింది.కాగా, సుప్రీం ధర్మాసనం కేజ్రీవాల్‌కి బెయిల్ మంజూరు చేసినప్పటికీ ఆయనను తన సిఎం పదవికి రాజీనామా చేయాలని బిజెపి నేతలు డిమాండ్ చేశారు. మరోవైపు ఆప్ నేతలు తమ నేతకు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆప్ నేతలు పంజాబ్‌లో సంబరాలు జరుపుకుంటున్నారు.

# ఈ దందా ఆగేదెన్నడు...?

- ఇష్టా రాజ్యంగా పెంచుతున్న ఫీజులు
- చోద్యం చూస్తున్న విద్యాశాఖ అధికారులు
- పాఠశాలలోనే పుస్తకాలు కొనాలనే ఒత్తిడి
- టీచర్ల జీతాలు అంతంత మాత్రమే



**కేపిజే న్యూస్,సెప్టెంబర్ 13,హైదరాబాద్ :** ప్రభుత్వ పాఠశాలలో కనీస వసతులు ఉండవని, ఉ పాధ్యాయు లు తక్కువ సంఖ్యలో ఉంటారని, తమ పిల్లవాడిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టరని అనే మానసిక ఆలోచనతో సామాన్య తల్లి దండ్రులు ఎంతో కష్టపడి, తమకంటే గొప్పస్థాయిలో తమ పిల్లలుం డాలి అనే ఉద్దేశ్యంతో ప్రయివేటు పాఠశాలకు పంపిస్తే, వారి రక్తాన్ని జలగలాగ పీల్చి పిప్పి చేస్తున్నారు. కార్పొరేట్ యాజమాన్యాలు విద్య అందరికీ అవసరం అని, ఆ అవసరం కోసం తల్లిదండ్రులు ఏమైనా చేస్తారు అని, ఒక అవకాశ వాదంతో, ప్రైవేట్ యాజమాన్యాలు విచ్చలవిడిగా దోపిడీ చేస్తున్నాయి. పుస్తకాలు, ఏకరూప దుస్తులు, బెల్టులు ఆఖరికి షఉ కూడా మా పాఠశాల్లో కొనాలని ఒత్తిడి చేస్తూ, సగటు మధ్య తరగతి కష్టాన్ని ఒక వైపు జలగాలాగా పీలుస్తున్న, విద్యశాఖ అధికారులు మాత్రం చోద్యం చూస్తూ, కేవలం ప్రెస్ నోట్ లకే ప్రాధాన్యం ఇస్తూ, చరవాణిలో సంప్రదిస్తే అందుబాటులో లేకపోవడం, ఒక వేళ ఉన్నా యాజమాన్యాలకు వంత పాడుతున్నారు. అంటేనే అర్థం చేసుకోవచ్చు, వారి మధ్యల ఉన్న సఖ్యత, అవినాభావ సంబంధం గురించి . విద్యహక్కు చట్టం 2009 ఏమైంది. ఫీజుల నియంత్రణ కోసం వేసిన చట్టాలు ఏవి, జీవో ఎంఎస్ నంబర్ 1, 1994 ప్రకారం వసూలు చేసిన ఫీజులో సగం టీచర్లకు జీతాల రూపం లో చెల్లించాలి. ఎన్ని ప్రభుత్వాలు మారిన టీచర్ల జీవితాలు, జీతాలు మారక పోగ, యాజమాన్యాల అర్థిక దోపిడీ ఎక్కువవుతుంది. ప్రైవేట్ యాజమాన్యాలకు అండగా అటు ప్రభుత్వం, ఇటు విద్యాశాఖ అధికారులు తోడుగా, అండగా ఉండటంతో వాళ్ల అరాచకాలకు అంతులేకుండా పోతుంది. ఆర్టీఏ అధికారులు సైతం ప్రతీ సంవత్సరం వెహికల్ యొక్క నాణ్యత, వాటి సామర్థ్యత, ఫస్ట్ ఎయిడ్ కిట్ ఉండాలి. వాహనంలో, అనేక కనీస జాగ్రత్తలు తీసుకోకుండా విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. స్థానిక విద్యాశాఖ అధికారులకు తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరమ్ తరపున ఎన్ని సార్లు వినతి పత్రం ఇచ్చినా.... నిమ్మకు నీరెత్తనట్లు వ్యవహరించే తీరు హాస్యాస్పదం. వేసవి కాలంలో వేతనం ఇవ్వక, ఏప్రిల్ లో చివరి 7 రోజులు కూడా వేతనం చెల్లించకుండా, ఈపిఎఫ్. పీఎఫ్, కనీసం గుర్తింపు కార్డు ఇవ్వక, అనుమతి లేని, యాజమాన్యాలు ప్రైవేట్ టీచర్ యొక్క శ్రమను దోపిడీ చేస్తూ, జీవోలను తుంగలో తొక్కుతూ, అటు రాజకీయ నాయకుల అండతో, ఇటు విద్యాశాఖ అధికారుల అండదండలతో ఇష్టా రీతిన వ్యవహరిస్తూ, విద్యార్థులను, వాళ్ళ తల్లిదండ్రులను సైతం ఇంతగా దగా, మోసం చేస్తుంటే, చాలా కలతగా ఉందన్నారు. ప్రభుత్వం ఈ ఫీజుల నియంత్రణ చట్టం, టీచర్ల వెతలు, వేతనాల విషయాల్లో దృష్టి సారించాల్సిన అవసరం ఉంది

# ఏచూరి దేశానికి దిశానిర్దేశం

### - ప్రజా చట్టాల రూపకల్పనలో కమ్యూనిస్టులే కీలకం

### సీపీఐ (ఎం) ఆధ్వర్యంలో సంస్మరణ సభ





**కేపి జేన్యూస్,సెప్టెంబర్ 13,ఖమ్మం :** దేశానికి దిశానిర్దేశం చేసే అనేక చట్టాల రూపకల్పనలో కమ్యూనిస్టులు కీలకంగా వ్యవహరించారు.. వాటిలో సీతారాం ఏచూరి పాత్ర ఎనలేనిదని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పేర్కొన్నారు. మార్క్సిజం విలువల కోసం పనిచేసిన మహోన్నత వ్యక్తి ఏచూరి అని కొనియాడారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ అధ్యక్షతన ఖమ్మంలోని సుందరయ్య భవనంలో శుక్రవారం నిర్వహించిన అఖిల భారత సీపీఐ(ఎం) కార్యదర్శి సీతారాం ఏచూరి సంస్మరణ సభకు వివిధ పార్టీల నాయకులు హాజరయ్యారు. సీతారాం ఏచూరి మృతికి సంతాపంగా ఆయన చిత్రపటం వద్ద పూలు ఉంచి నివాళి అర్పించారు. అనంతరం జరిగిన సభలో నున్నా నాగేశ్వరరావు ప్రసంగించారు. భారతదేశ వామపక్ష ఉద్యమంలో ఓ అరుణతార రాలిందని, ఓ సిద్ధాంతకర్త, ఓ దార్శనికుణ్ణి దేశం కోల్పోయిందని అన్నారు. ఆర్థిక, సామాజిక అసమానతలు లేని సమసమాజ స్థాపనకు కమ్యూనిస్టు నేతగా సీతారాం ఏచూరి చేసిన కృషి ఎనలేనిదన్నారు. లౌకిక, వామపక్ష పార్టీలను సమన్వయం చేస్తూ విచ్ఛిన్నకరవాదులను, ఫాసిస్టు పాలనకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు పోరాటం సాగిస్తున్న తరుణంలో సీతారాం ఏచూరి మృతి చెందడం విషాదకరమని పేర్కొన్నారు. దేశంలో మతతత్వం ఎంత ప్రమాదకరమో..తన రచనల ద్వారా వివరించారని చెప్పారు. దేశంలో కొద్దిమంది చేతుల్లోకి సంపద పోగవుతుందని.. పేదలు, సంపన్నుల దేశంగా భారతదేశం విడిపోయిందని స్పష్టం చేసినట్లు వివరించారు. యూపీఏ%-%1, ఎన్‌డీఏలు ఏకపక్షంగా పాలన సాగిస్తున్న క్రమంలో పార్లమెంట్‌లో ప్రజా వ్యతిరేక బిల్లులను రద్దు చేయించడంతో పాటు.. వాయిదా వేయించడంలో ఏచూరి కీలకంగా వ్యవహరించారని చెప్పారు. కమ్యూనిస్టు సిద్ధాంతమంటే బీజేపీ సైతం ఏచూరిని ఉత్తమ పార్లమెంటేరియన్‌గా ఎంపిక చేయాల్సిన ఆవశ్యకత ఏర్పడిరదంటే ఆయన వ్యక్తిత్వం ఎంతటి మహోన్నతమో అర్థం అవుతుందన్నారు. ఉన్నత కుటుంబంలో పుట్టి పెరిగినా.. యూపీఎస్సీ ఆలిండియా ర్యాంకర్‌గా.. జేఎన్‌యూ అధ్యక్షుడుగా.. ఆయన చూపించిన పోరాట పటిమ కీర్తించదగినదని అన్నారు. ఎమర్జెన్సీ విధించిన అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ సైతం కమ్యూనిస్టుల నేతృత్వంలో ఏచూరి పోరాటపటిమకు తలొగ్గక తప్పలేదని తెలిపారు. వర్తమాన పరిస్థితులకు అనుగుణంగా రాజకీయాలను మలుస్తూ.. ఇండియా కూటమి ఆవిర్భావానికి రూపకల్పన చేసిన వారిలో ముఖ్యులు ఏచూరి అన్నారు. ఉపాధిహామీ చట్టం, సమాచార హక్కు చట్టం, అటవీహక్కుల పరిరక్షణ చట్టం వంటి ఎన్నో ప్రజోపయోగ చట్టాల రూపకల్పనలో సీతారాం ఏచూరి పాత్ర ఎనలేనిదని విశ్లేషించారు. అంతర్జాతీయ కమ్యూనిస్టులను సమన్వయం చేసుకోవడంతో పాటు సాధారణ సంబంధాలను నెరపడంలోనూ ఏచూరి ముందుండేవారని చెప్పారు. మార్క్సిజం విలువల కోసం పనిచేసిన మహోన్నత వ్యక్తిగా పేర్కొన్నారు.

### కమ్యూనిస్టులకు ప్రేరణ: బాగం హేమంతరావు

సీతారాం ఏచూరి సిద్ధాంతం కమ్యూనిస్టులకు ఓ ప్రేరణ, స్ఫూర్తిదాయకమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బాగం హేమంతరావు పేర్కొన్నారు. 90వ దశకంలో నూతన ఆర్థిక విధానాలు, సోవియట్ యూనియన్ పతనం వంటి క్లిష్ట పరిస్థితుల్లో ఏచూరి కమ్యూనిస్టులకు ఓ ధైర్యంగా ఉన్నారని తెలిపారు. ఆయన మరణం దేశ రాజకీయాలు, లౌకిక ప్రజాస్వామ్య శక్తులకు తీరని లోటని అన్నారు. మార్క్సిజం%-%లెనినిజం శాస్త్రీయమైనది అదే శాశ్వతమని తన రచనల ద్వారా నిరూపించారని తెలిపారు. భారతం, రామాయణ ఇతివృత్తాల ఆధారంగా సమకాలీన అంశాలను విశ్లేషిస్తూ దేశ ప్రజానీకానికి ఉపయోగపడే కమ్యూనిస్టు భావజాల వ్యాప్తికి కృషి చేశారని వివరించారు. ఏచూరి అమరుడు %-% అజరామరుడు అని పేర్కొన్నారు.

### భారత రాజ్యాంగ పీఠికలో అంశాల ఆధారంగా రచనలు: కొల్లి సత్యనారాయణ

భారత రాజ్యాంగ పీఠికలో అంశాల ఆధారంగా సీతారాం ఏచూరి రచనలు చేశారని ఐలూ రాష్ట్ర కార్యదర్శి కొల్లి సత్యనారాయణ తెలిపారు. స్టడీ అండ్ స్ట్రగుల్ సిద్ధాంతాన్ని ఎస్ఎఫ్ఐ కి ఆపాదించిన ఘనత ఏచూరిదే అన్నారు. న్యాయ వ్యవస్థపైన తన అభిప్రాయాలను వెల్లడిరచడంలో ఆయన ఎప్పుడూ ముందుండేవారన్నారు. భావ ప్రకటనా స్వేచ్ఛను హరించేందుకే భారత న్యాయవ్యవస్థలో మార్పులు చేశారని, నూతన చట్టాలు తీసుకువచ్చారని విశ్లేషణలను ఏచూరి తన రచనలు, ఉపన్యాసాల ద్వారా వెల్లడిరచారని తెలిపారు. 1978లో ఎస్ఎఫ్ఐలో తాను పనిచేస్తున్నప్పుడు తొలిసారి ఏచూరిని కలిసినప్పుడు ఆయనలో ఆవేశం, ఉద్రేకం చూశానని, కానీ ఆ తరువాతి కాలంలో ఆయన పరిణతి పొందిన తీరు భారత రాజకీయ ముఖచిత్రాన్నే మార్చివేసిందని అన్నారు.

### ప్రజా ఉద్యమాలులో దిట్ట: పి.సోమయ్య

ప్రజా ఉద్యమాల నిర్వహణ, పార్లమెంట్‌లో వివిధ అంశాలను విశ్లేషించడంలో సీతారాం ఏచూరి దిట్ట అని సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు పి.సోమయ్య చెప్పారు. ఎలక్టోరల్ బాండ్స్ ద్వారా బీజేపీ చట్ట విరుద్ధంగా ఆదాయాన్ని సమకూర్చుకోవడాన్ని సవాలు చేస్తూ సుప్రీం కోర్టులో ఏచూరి కేసు వేసిన విషయాన్ని ప్రస్తావించారు. ఆ తర్వాతే ఎలక్టోరల్ బాండ్స్ ద్వారా వివిధ పార్టీలు ఎంత ఆదాయాన్ని సమకూర్చుకున్నాయో వెల్లడిరచాల్సి వచ్చిందన్నారు. వ్యవస్థపై ఆధారపడి చట్టాలు ఉంటాయి తప్ప.. చట్టాలపై ఆధారపడి వ్యవస్థలు ఉండవని చెప్పిన నాయకుడు ఏచూరి అని తెలిపారు. కమ్యూనిస్టులు లేకపోతే ఈ దేశానికి భవిష్యత్ ఉందా? అని నిరూపించిన నేత సైతం ఆయనేనని పేర్కొన్నారు.

ఈ సంతాప సభలో సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాచర్ల భారతి, బుగ్గవీటి సరళ, కళ్యాణం వెంకటేశ్వరరావు, బండి రమేష్, మహిళా సంఘం నాయకురాలు ఏపూరి లత, బీఆర్ఎస్ జిల్లా నాయకులు గుండాల కృష్ణ, కాంగ్రెస్ రైతు నాయకులు నల్లమల వెంకటేశ్వరరావు, తెలంగాణ ప్రజాఫ్రంట్ నాయకులు మచ్చా వెంకటేశ్వర్లు, ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థి సంఘం నాయకులు ఎం.సుబ్బారావు, సీపీఐ(ఎం.ఎల్.) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు సమర్ధవంతంగా విధులను నిర్వహించాలి

### - స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ

**కేపిజేన్యూస్,సెప్టెంబర్ 13,ఖమ్మం :** పంచాయతీ విధులను అధికారులు సమర్ధవంతంగా నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ ఎంపీడీవోలు, మునిసిపల్ కమిషనర్లు, మండల పంచాయతీ అధికారులతో పంచాయతీ విధుల నిర్వహణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ గ్రామ పంచాయతీల వారీగా ఓటరు జాబితా రూపకల్పనపై వచ్చిన అభ్యంతరాలను రిజిస్టర్ లో నమోదు చేయాలని సూచించారు. జిల్లాలోని పంచాయతీ కార్యదర్శుల బదిలీ, రిలీవింగ్ ప్రక్రియ త్వరగా పూర్తిచేసుకుని, ప్రతి గ్రామంలో నూతన పంచాయతీ కార్యదర్శి విధులలో చేరి పోవాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలోని మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలలో వినాయక నిమజ్జనానికి కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. సెప్టెంబర్ 17న నిర్వహించే ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా ప్రతి గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో జాతీయ పతాకావిష్కరణ నిర్వహించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఉన్న మున్సిపాలిటీలు, మండలాల పరిధిలో పారిశుధ్య నిర్వహణ, పచ్చదనం పెంపుదలకు అధికారులు సమన్వయంతో పని చేయాలని అదనపు కలెక్టర్ అన్నారు. వరద ప్రభావిత గ్రామాలలో పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పిచ్చి మొక్కలను పూర్తి స్థాయిలో తొలగించాలని, నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని, త్రాగునీటి సరఫరా నాణ్యతను పరిశీలించాలని, దోమలు రాకుండా ఎప్పటికప్పుడు ఫాగింగ్ చేపట్టాలని, పారిశుధ్య నిర్వహణ పట్ల మండల పంచాయతీ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి పర్యవేక్షించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. గ్రామ పంచాయతీలలో పనిచేసే మల్టీపర్పస్ వర్కర్ల వేతనాలు సకాలంలో అందేలా ఎప్పటికప్పుడు ఫాలోఅప్ చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. సీసీ చార్జీలు, ఇంటి పన్ను, ప్రాపర్టీ టాక్స్ మొదలగు పనుల వసూళ్లు, ట్రాక్టర్ ఈఎంఐ చెల్లింపులు మొదలగు అంశాలను మండల స్థాయిలో ప్రత్యేకంగా సమీక్షించుకోవాలని ఆమె తెలిపారు. గ్రామ పంచాయతీలలో లేఔట్, భవన నిర్మాణ అనుమతులు నిబంధనల ప్రకారం జారీ చేసేలా చూడాలని, గ్రామాలలో నిర్మించిన స్మశాన వాటిక, సెగ్రిగేషన్ షెడ్ వినియోగించేలా చూడాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ సి.ఈ.ఓ. బి. నాగలక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారి ఆశా లత, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, డి.ఎల్.పి.ఓ. రాంబాబు, ఎంపీడీవోలు, మునిసిపల్ కమిషనర్లు, మండల పంచాయతీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## ఆకట్టుకుంటున్న సంగీత కచేరి గణనాథులు



**కేపిజేన్యూస్,సెప్టెంబర్ 13,అయినవిల్లి :** అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి శ్రీవిఘ్నేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి సంగీత కచేరి వినాయకులు. ప్రసిద్ధి చెందిన ఆలయంలో వినాయక చవితి నవరాత్రులు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఆలయంలో ఏర్పాటు చేసిన సంగీత కచేరి వినాయకులు అందరిని ఆకట్టుకుంటున్నాయి. కదలాడే విధంగా ఏర్పాటు చేసిన వినాయకులు సంగీతం వాయిస్తున్నట్లు, డోలు, గిటారు, వీణ, మృదంగం, తబలా ఇలా అనేక రకాల సంగీత కచేరి వాయిస్తున్నట్లు ఏర్పాటు చేసిన కదలాడే వినాయక విగ్రహాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. ఆలయానికి వచ్చే భక్తులు విఘ్నేశ్వర స్వామివారిని దర్శించుకుని విశేషంగా ఏర్పాటు చేసిన కదలాడే వినాయకులను చూసి అందరూ మంత్రముగ్ధులు అవుతున్నారు. సంగీతం వాయించే వినాయకులను చూసి నిజంగా వినాయకులే వాయిస్తున్నట్టుగా ఏర్పాటు చేసిన సంగీత కచేరి వినాయకులు ఆలయంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అయినవిల్లి విఘ్నేశ్వర స్వామి ఆలయం ప్రసిద్ధి చెందిన ఆలయం కావడంతో సుదూర ప్రాంతాల నుంచి స్వామివారిని దర్శించుకునేందుకు పెద్ద ఎత్తున భక్తులు తరలి వస్తున్నారు. ఆలయంలో ఏర్పాటు చేసిన సంగీత కచేరి వినాయకులను చూసి సెల్ఫీలు తీసుకుని సందడి చేస్తున్నారు భక్తులు. నవరాత్రి ఉత్సవాలలో ఆలయంలో ఈ సంగీత కచేరి వినాయకులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి..

## శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు

### -డీజీపీకి సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు



**కేపిజే న్యూస్,సెప్టెంబర్ 13,హైదరాబాద్:** శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే కఠినంగా వ్యవహ రించాలని డీజీపీకి సీఎం రేవంత్ ఆదేశించారు. లా అండ్ ఆర్డర్‌పై సీఎం రేవంత్ ఫోకస్ చేశారు. లా అండ్ ఆర్డర్‌పై సమీక్ష నిర్వహించను న్నారు. శాంతి భద్రతలను కాపాడే విషయంలో సీరియస్‌గా ఉండాలని డీజీపీకి సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతీసేలా ఎవరు ప్రవర్తించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అధికారం పోయిందనే అక్కసుతో కొందరు కుట్రలు చేస్తున్నారని సీఎం రేవంత్ మండిపడ్డారు. సైబరాబాద్ కమిషనర్లతో డీజీపీ జితేం దర్ సమావేశమయ్యారు. శాంతిభద్రతల విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడ దన్న డీజీపీ శాంతిభద్రతల కు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. తెలంగాణలో పరిస్థితిని చెడగొట్టేందుకు ప్రయ త్నించే వ్యక్తులపై జీరో టాలరెన్స్ ఉంటుందన్నారు. ప్రజలందరూ చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవద్దని డీజీపీ విజ్ఞప్తి చేశారు.

చేడే అసోసియేషన్ - మధిర

చంద్రిక మెడికల్ వెనుక - మధిర సెల్: 8499998696

మావద్ద కంప్యూటర్ కోర్స్

Ms Office, Tally, Accounting

ప్రాక్టికల్ వర్క్ 45 రోజులలో నేర్పించబడును



కేవలం Students కి మాత్రమే నేర్పించి

ప్లేస్మెంట్ చూపించబడును

ఫీజు :- రూ|| 2000/-

LK Job Consultancy